కష్టపడి మార్కులు సాధించారు

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని సాందీపని జూనియర్ కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్‌లో ఎంపీసీలో ఎండీ. జహంగీర్ 989, సింధూరి 987, సయేదా ఆయేషా ఫాతిమా, అప్సర్, నవదీప్‌లు 986, వైష్ణవి 984, సాహితి 983, ప్రనీత 980 మార్కులు సాధించారు. బైపీసీలో సాయి వరుణ్ 979, లావణ్య 970, సపా అసిమా 989, ఆయెషా మహీనా 986, సాయి సంజన 981, జబీన్ 980 మార్కులు సాధించారు. సీఈసీలో హేబా షాజ్ 976, సమీన్ 974, ఎంఈసీలో హరిక 973 మార్కులు సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో సుప్రీతా గౌడ్, వి.స్నూజిలు 466 మార్కులు, నందిని, వైష్ణవిలు 465, దివ్య, ఎస్వాప, రక్షితలు 463 మార్కులు సాధించారు. బైపీసీలో అఖిలా 433, రియాజ్‌ఖాన్ 430, జైనాబ్ రాంషా 428, సీఈసీలో అజయ్‌కుమార్ 476, షిరీన్ బేగం 472, నిఖిల్‌రెడ్డి 470 మార్కులు సాధించారు.



హబా షాజ్ | అఖిల | అజయ్‌కుమార్ | సాయి వరుణ్

శ్రీ ఆర్యభట్ట కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్‌లో ఎంపీసీలో సాయి వరుణ్ 979, లావణ్య 970, సాయి వర్షన్ 968, బైపీసీలో వైష్ణవి 980, విశాల, శ్రీనివాస్ 976 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో హరిప్రసాద్ 465, సాత్విక్ 460 మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ గురువేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హన్మంతరావు, వశిష్ట కళాశాల బైపీసీలో అఫ్రా కుల్సుమ్ 979 సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో బైపీసీలో రంశా పర్వీన్ 427, ఎస్‌ఆర్‌కే కళాశాలలో ఫస్ట్‌ఇయర్ ఎంపీసీలో స్నేహ 452, అక్షితవాణి 451, మార్కులు సాధించారు. వీరిని ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం సత్కరించారు.



ఆర్ యోగేష్ | భవాని

భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఫలితాల్లో ప్రతిభను చూపారు. ఆర్.యోగేశ్ ఎంపీసీలో 988 మార్కులు, సీహెచ్ భవాని 961, సీఈసీలో సీహెచ్ నిఖిత 819 మార్కులు, ఎం. శ్రావ్య 810 మార్కులు సాధించారు.



నిఖిత | శ్రావ్య



సాత్విక్ | నిఖిత

ఇంటర్‌లో 95శాతం పాస్

తాడ్వాయి: తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ చదువుతున్న సాత్విక్‌కు 931, నికితకు 929 మార్కులు వచ్చాయి. ఫస్టియర్‌లో రాకేష్ 451, గాయిత్రికి 420 మార్కులు వచ్చాయి.



రాకేష్ | గాయిత్రి



ముస్కాన్ బేగం | నౌసిన్ బేగం

సదాశివనగర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెకండియర్ బైపీసీలో ముస్కాన్ బేగం 971, ఎంపీసీలో నౌసిన్ బేగం 946, సీఈసీలో ఎన్.సతీశ్ 946, హెచ్ఈసీలో వై.నటరాజ్ 828 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో రణదీప్ 443, బైపీసీలో సంపూర్ణ 417 మార్కులు సాధించారు.



ఎన్.సతీశ్



రణదీప్ | సంపూర్ణ

సదాశివనగర్: మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఎంపీసీలో డి. రచన 957, బైపీసీలో నౌరిన్ బేగం 971, సీఈసీలో కె.గుణవతి 939, ఎంఈసీలో ఎస్.పద్మావతి 922 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో కె.విశ్వజ 444, బైపీసీలో ఎండీ సనా 409, సీఈసీలో కె.శ్వేత 425 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు.



రచన | నౌరిన్ బేగం | గుణవతి | పద్మావతి

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లిలోని మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి ఉత్తమ మార్కులు పొందినట్లు ప్రిన్సిపాల్ ఇంతియాజ్ అలీ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎండీ.అవేజ్ 470 మార్కులు 464లు, ఎండి.బాసిత్ 454 మార్కులు పొందినట్లు పేర్కొన్నారు. అలాగే బైపీసీ మొదటి సంవత్సరంలో బి.హీరాలాల్ 440 మార్కులకు 430, ఎస్.సందీప్ 425 మార్కులు సాధించారన్నారు. ఫైనల్ ఇయర్ ఎంపీసీలో ఎన్.కళ్యాణ్ వెయ్యి మార్కులకు 974, ప్రేందాస్ 954, బైపీసీలో ఫసియొద్దీన్ 969, నితీష్ 954 మార్కులు పొందినట్లు వివరించారు.



అవేజ్ | ఫసియొద్దీన్



నితీష్ | ప్రేందాస్ | కళ్యాణ్ | సందీప్ | బాసిత్

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. సెకండియర్ ఎంపీసీలో శ్రావ్య, స్పందనలు 961 మార్కులు, బైపీసీలో అనిత 957, ఎంఈసీలో అశోక్ 965,, సీఈసీలో శిరీష 882 మార్కులను సాధించగా, ఫస్టియర్‌లో ఎంపీసీలో అర్పిత 459, బైపీసీలో జవేరియా 426, సీఈసీలో అస్మిత 402 మార్కులను సాధించినట్లు ప్రిన్సిపాల్ సాయిబాబా తెలిపారు. సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో సెకండియర్ ఎంపీసీలో శివరాం 942, బైపీసీలో సందీప్ 962, ఫస్టియర్‌లో ఎంపీసీలో గణేష్ 414, బైపీసీలో వంశీకృష్ణ 421 మార్కులు సాధించారు. గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఎంపీసీలో కృష్ణ 977, బైపీసీలో మనీషా 966 మార్కులు వచ్చాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో సాయికృష్ణ 903, బైపీసీలో ప్రవంతి 892, సీఈసీలో దివ్యశ్రీ 907 మార్కులను సాధించినట్లు ప్రిన్సిపాల్ హేమచందర్ తెలిపారు.

దోమకొండ: కస్తూర్బా కళాశాలకు చెందిన సెకండియర్ ఎంపీసీలో వైష్ణవి 946, మొదటి ఏడాది ఎంపీసీలో స్వప్న 446 మార్కులు, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల సెకండియర్ విద్యార్థి పూజ 984, కీర్తి 958, వైష్ణవి 970 మార్కులను సాధించారు.



వైష్ణవి | స్వప్న

రామారెడ్డి: రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న బైపీసీలో శ్రీజకు 967 మార్కులు వచ్చాయి. ఇదే కళాశాలలో చదువుతున్న మరో నలుగురు విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించినట్లు సిబ్బంది తెలిపారు.



శ్రీజ

లింగంపేట: లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఉదయ్‌తేజ 950, ఎంపీసీలో విస్వాంత్ అక్షిత 945, కస్తూర్బా బాలికల గురుకుల కళాశాలలో ఎంపీసీలో అక్షయ 927 మార్కులు సాధించారు. కస్తూర్బా కళాశాల ఫస్టియర్ బైపీసీలో అనూష 415, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సారిక ఎంపీసీలో 400 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి తెలిపారు.



సారిక



ఉదయ్‌తేజ | అక్షిత | అక్షయ | భవాని | అనూష

బాన్సువాడ: కాగూర్ కళాశాలకు చెందిన ఫస్టియర్ ఎంపీసీలో మాధవి 456, బాలజీ 456, బైపీసీలో ముస్కాన్ 423, సీఈసీలో మానస 458 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రమ్యశ్రీ 986, సుజన 986, ప్రవీణ్ 986, బైపీసీలో శ్రేష్ట 985, పానాజ్ 983, సీఈసీలో లలిత 967 మార్కులు సాధించి ప్రతిభా చాటారని ప్రిన్సిపల్ మైశయ్య తెలిపారు. భారత రత్న జూనియర్ కళాశాలకు ఉమామహేశ్ బైపీసీలో 994, బైపీసీలో శ్రావణికి 976, సీఈసీలో షాహిద 924, నందిని 923, ఫస్టియర్ ఎంపీసీలో రాజు 459, బైపీసీలో మిజ్న 431, వసంతకు 420 మార్కులు వచ్చినట్లు ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ తెలిపారు.



మాధవి | రమ్యశ్రీ | శ్రేష్ట

మద్నూర్: మండల కేంద్రంలోని రాంసుఖ్ బాల్ ముకుంద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో అశ్విని 909, అంబిక 893, బైపీసీలో సానియ 941, శ్రీదేవి 913, సీఈసీలో సంతోష్ 580 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో హరిక 342, బైపీసీలో మల్లిక 408 మార్కులు పొందారు.

బాన్సువాడ రూరల్: కొత్తాబాది మోడల్‌స్కూల్ ఎంపీసీ ఫస్టియర్‌లో దివ్య 460 మార్కులు, సెకండియర్ బైపీసీలో కుద్సియాబాత్ 970, ఎంపీసీలో అరుణ్‌కుమార్ 962, సీఈసీలో అపర్ణ 955 మార్కులు సాధించారు.

క్లుప్తంగా

సైబర్ నేరాలపై అవగాహన

పిట్లం: ఆపదలో ఉన్నప్పుడు స్పందించాల్సిన తీరు, సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై షీ టీమ్ సభ్యులు విజయ్‌కుమార్, ప్రియాంక మంగళవారం పిట్లంలో ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తిస్తే 1930 లేదా 100 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. గ్రామంలో అనుమానాస్పదంగా తిరిగే కొత్త వ్యక్తుల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు.

సంచార పశువైద్య సేవలతో ఉపయోగం

దోమకొండ: పశువులు, జీవాల పెంపకందారులు 1962 సేవలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో 1962 సంచార పశువైద్య సేవలపై నిర్వహించిన అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ నల్లపు అంజలి, సింగిల్‌విండో చైర్మన్ నర్సారెడ్డి, నాగరాజ్‌రెడ్డి, పశు వైద్యులు సాయికుమార్, అప్సర్, మహమూద్ పాల్గొన్నారు.

పీటీ ఉషా అథ్లెటిక్స్‌లో దక్కిన ప్రవేశం

కామారెడ్డి అర్బన్: కేరళ రాష్ట్రంలో ఉన్న పరుగుల రాణి పీటీ ఉష స్కూల్ ఆఫ్ అథ్లెటిక్స్‌లో కామారెడ్డి పట్టణానికి చెందిన మోతే రితికకు 9వ తరగతిలో ప్రవేశం దక్కింది. మోతే చిన్నస్వామిగౌడ్, వాణిల కుమార్తె స్థానిక జీవదాన్ హైస్కూల్‌లో 8వ తరగతి వరకు చదివింది. రితికను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జైపాల్‌రెడ్డి, కేపీ అనిల్‌కుమార్, అథ్లెటిక్ కోచ్ శివాగౌడ్ అభినందించారు.



పీటీ ఉషతో రితిక

అయ్యప్ప పురస్కార్ అవార్డు అందజేత



బాన్సువాడ రూరల్: మండల కేంద్రానికి చెందిన మొదటి అయ్యప్పస్వామి మాలాధారులు బెజుగం శంకర్ గురుస్వామి అఖిల భారతీయ అయ్యప్ప పురస్కార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను అయ్యప్ప ధర్మ ప్రచార సభ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ గురుస్వామి, సుధాకర్ యాదవ్, గుడికొండ సుబాష్, కొండలవాడి మాధవ్, కర్న సిద్దు, వీరప్ప, వర్షిత్ తదితరులు సన్మానించారు.

బూత్ స్థాయిలో ఓటర్ల ఇంటింటి సర్వే

కామారెడ్డి అర్బన్: ఒకే ఇంటి నంబర్‌లో ఆరు కంటే ఎక్కువ మంది ఓటర్లుగా నమోదై ఉంటే బూత్ స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని, నాయకులు అందుబాటులో ఉండి సహకరించాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. జూన్ 1వ తేదీ నుంచి ఈవీఎంల తొలి స్థాయి తనిఖీ ప్రారంభం అవుతుందని ఆర్డీఓ వివరించారు.

వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాల సమర్పణ



కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 5వ వార్షికోత్సవం సందర్భంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ మంగళవారం స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి పెద్ద నారాయణ, బందారి యాదవరెడ్డి, కౌన్సిలర్ కారర్ల శ్రీనివాస్, బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ,పీఏసీఎస్ కృష్ణమూర్తి, లింగారెడ్డి, ఐరేనుని డీఏ, గోనే శ్రీనివాస్, చందు, పంపరి లక్ష్మణ్, సర్పంచ్ రాజు, ప్రవీణ్, నల్లాన్, వైద్య కిషన్, వెంకటేష్, గంగాధర్ పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు..

బీబీపేట: మండలంలోని మాందాపూర్‌లో కొన్ని రోజులుగా జరుగుతున్న రేణుకా ఎల్లమ్మ ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం సర్పాల్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఉద్యోగాలు తొలగిస్తారా?

కామారెడ్డి టౌన్: డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ ధ్వజమెత్తారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు చేపడుతున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా కన్వీనర్ లక్ష్మనాయక్, పూలసింగ్, విజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం కక్ష కట్టింది

- మండల నర్సభ్య సమావేశంలో ఎమ్మెల్యే హన్మంత్ సింధే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌సింధే

మద్నూర్: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాల్సిన నిధులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష కట్టిందని ఎమ్మెల్యే హన్మంత్‌సింధే పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ లక్ష్మీబాయి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల బిల్లుల విషయమై కేంద్రం కొర్రీలు పెడుతూ కూలీలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. మెన్నూరు నీళ్ల పోసి న కూలీ డబ్బులు మంజూరు కాలేదని సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తడిహిప్పర్గా ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కబ్జా చేసిన విషయమై తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదని సర్పంచ్ ప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల సహాయంతో కబ్జా చేసిన స్థలాన్ని వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే సూచించారు. తహసీల్దార్ అనిల్, ఎంపీడీఓ రవీశ్వర్‌గౌడ్, ఈజీఎస్ ఏపీఓ వద్ద, జెడ్పీటీసీ అనిత, సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు సురేష్, డీసీసీబీ డైరెక్టర్ రాంపటేల్ పాల్గొన్నారు.

ఆలయంలో అసిస్టెంట్ కమిషనర్ పూజలు



కామారెడ్డి టౌన్: దేవాదాయ శాఖకు చెందిన నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ మంగళవారం కామారెడ్డి పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం ఆమె వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ నల్లని కృష్ణహరి, డైరెక్టర్లు అన్నారపు నరేష్‌రెడ్డి, రాజేష్, భారతి, అర్చకులు నాగయ్య, భీమసేన ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



బ్రాహ్మణపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి

నిజాంసాగర్: రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర దక్కాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అచ్చంపేట సొసైటీ చైర్మన్ కయ్యం నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బ్రాహ్మణపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సర్పంచ్ బాలయ్య, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని బ్రాహ్మణపల్లి, క్రిష్ణాజివాడి, సోమారం, ఎండ్రియాల్ గ్రామాల్లో సింగిల్ విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం తనిఖీ

భిక్కనూరు: మండలంలోని కాచాపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కో ఆపరేటివ్ క్లస్టర్ అధికారి రమేష్ మంగళవారం తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీపీ గాలిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కిష్టాగౌడ్ ఉన్నారు.

ఎల్లారెడ్డి: మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్లస్టర్ ఆఫీసర్ శ్రీనివాస్, మానిటరింగ్ ఆఫీసర్ రాధిక మంగళవారం పరిశీలించారు. ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు.

పోరాటానికి మద్దతు ఇవ్వండి



షబ్బీర్‌అలీకి వినతిపత్రం ఇస్తున్న వీడీసీ అధ్యక్షుడు

భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని వీడీసీ అధ్యక్షుడు మహిపాల్ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ మంత్రి షబ్బీర్ అలీని కోరారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాల వల్ల రోగాలబారిన పడుతున్నా యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదన్నారు.

ఎండలోనే దీక్ష..

ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా కాచాపూర్‌లో 15 రోజులుగా దీక్ష కొనసాగిస్తున్నారు. దీక్షల కోసం ఏర్పాటు చేసిన టెంటును తొలగించాలని పోలీసులు టెంటోవౌస్ యజమానికి ఫోన్ చేసి చెప్పడంతో వారు టెంటును తీసివేశారు. దీంతో చేసేది ఏమిలేక ఆందోళనకారులు మంగళవారం మండుటెండను సైతం లెక్క చేయకుండా దీక్షను కొనసాగించారు.

పంచాయతీ అకౌంట్లపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలి

సదాశివనగర్: గ్రామ పంచాయతీ అకౌంట్లపై ఉన్న ఫ్రీజింగ్‌ను వెంటనే ఎత్తివేయాలని మండల సర్పంచ్‌ల పోరం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోరం అధ్యక్షుడు జంగిటి గంగారెడ్డి మాట్లాడుతూ ఫ్రీజింగ్ ఉండటం వల్ల అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బద్దం శ్రీనివాస్ రెడ్డి, ముదువ బాల్‌రెడ్డి, బదాల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

సెలవులు ఇవ్వండి



రిజిస్ట్రార్‌కు వినతిపత్రం ఇస్తున్న అధ్యాపకులు

కామారెడ్డి అర్బన్: డిగ్రీ కళాశాలలకు 10 నుంచి 31వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రకటించాలని టీబీపీటీఏ, టీజీఎస్‌టీఏ అధ్యాపక సంఘాలు మంగళవారం రిజిస్ట్రార్ యాదగిరికి వినతి పత్రం అందజేశారు. ఆదేశించిన పరీక్షల ఎవల్యూయేషన్ రెమ్యునరేషన్ పెంచాలని కోరారు.

లోపాలను సరిదిద్దాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

కామారెడ్డి అర్బన్: పేదల ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జారీ చేసిన జీవో 58, 59లో ఉన్న లోపాలను సరిదిద్దాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌కు వినతిపత్రం అందజేశారు.

సంక్షిప్తం

నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడి నియామకం

రాజంపేట: నాయీ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా కొన్నల నాందేవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ నాయీబ్రాహ్మణ జనశక్తి సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నారాయణపురం మహేందర్ సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొన్నల శ్రీనివాస్, సంఘసభ్యులు కొన్నల రాజశేఖర్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

బాన్సువాడ: బాన్సువాడ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ప్రారంభించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారికి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగం అన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్, వైస్ చైర్మన్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

డోంగ్లీ ఆర్ఐగా బాధ్యతల స్వీకరణ

మద్నూర్: డోంగ్లీ మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా దీపక్‌రావ్ బాధ్యతలు చేపట్టారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు

నిజాంసాగర్: కొత్తగా 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.11 కోట్లు మంజూరు చేసిందని జెడ్పీ వైస్‌చైర్మన్ దఫేదార్ శోభ అన్నారు. మంగళవారం మండలంలోని మహమ్మద్‌నగర్ ఆమె మాట్లాడుతూ నూతన సబ్‌స్టేషన్ మంజూరు విద్యుత్ సమస్యలు తీరుతాయన్నారు.

ఆరోగ్య మహిళ కార్యక్రమం ఎంతో ఉపయోగం

మద్నూర్: ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రాం ఆఫీసర్ శోభారాణి సూచించారు. డోంగ్లీ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం సందర్భంగా ఆమె ఆస్పత్రిని సందర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ రీతు పటేల్, ఆరోగ్య బోధకుడు దస్తీరాం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తికి సహాయం

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి వద్ద జాతీయ రహదారిపై స్పృహ కోల్పోయి పడి ఉన్న యువకుడికి మాజీ మంత్రి షబ్బీర్ అలీ సహాయం అందజేశారు. దోమకొండకు వెళ్తున్న షబ్బీర్ అలీ రోడ్డుపై పడి ఉన్న యువకుడిని గుర్తించి తొలుత నీటిని తాగించి స్పృహలోకి వచ్చాక వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెదక్ జిల్లా నర్సింగ్ గ్రామానికి చెందిన వ్యక్తిగా తన పేరు బాబు అని వివరాలు వెల్లడించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ. 3 వేలు అందజేశారు.

ప్రజాసేవతోనే గుర్తింపు

రామారెడ్డి: ప్రజాసేవతోనే గుర్తింపు లభిస్తుందని గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం రావు అన్నారు. కాలభైరవుడి ఆలయంలో రామారెడ్డి ఎంపీటీసీ–2 నూనె భాగ్యలక్ష్మిశ్యాం దంపతులకు సత్యం రావు, మాజీ ఆలయ చైర్మన్ గంజెం రిష్ గుప్తా సమస్యలను గుర్తించేందుకు ద్విచక్రవాహనాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారెడ్డి దశరథ రెడ్డి, పడిగెల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హిందువుల మనోభావాలు దెబ్బ తీయొద్దు

కామారెడ్డి టౌన్: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెనిఫెస్టోలో బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని ప్రకటించి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా చేశారని తక్షణమే క్షమాపణ చెప్పాలని రాష్ట్రీయ హిందు సమితి ప్రతినిధులు డిమాండ్ చేశారు. అంతకుముందు హనుమాన్ ఆలయంలో వారు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతినిధులు శ్రీనివాస్, చంద్రగౌడ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్డీసీ బస్టాండ్ ప్రారంభం

లింగంపేట: మండల కేంద్రమైన లింగంపేటలో పునర్నిర్మాణం చేపట్టిన ఆర్టీసీ బస్టాండ్‌ను బుధవారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రారంభిస్తారని సర్పంచ్ బొల్లు లావణ్య తెలిపారు. రూ. 56 లక్షలతో సీసీ రోడ్లు, మూత్రశాలలు, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

భిక్కనూరు: రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన సౌత్ క్యాంపస్‌లో మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగాలను క్రమబద్ధీకరణకు ప్రభుత్వం 2016లో జీవో ఇచ్చినా అమలు చేయలేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ యాలాద్రి,సునీత, రమాదేవి, నరసయ్య, వైశాలి, సరిత, శ్రీమాత దిలీప్ తదితరులు పాల్గొన్నారు.